# 5. ఈ-సర్వీసులు



ఆంగ్లమూలం:

**శ్రీ పి.గిరిబాబు**

DIG (R&S), Nellore

తెలుగు అనువాదం: **ఎం. ఆదినారాయణరెడ్డి,** సబ్ రిజిస్ట్రార్, పొదిలి

1. **రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ వెబ్‌సైట్ ఏది ?**

registration.ap.gov.in

2. **కార్డ్ (CARD) అంటే ఏమిటి ?**

కంప్యూటర్ ఎయిడెడ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిపార్టుమెంటుకు సంక్షిప్త రూపమే CARD. కంప్యూటర్లు, వెబ్ కెమెరాలు, వేలిముద్రల యంత్రాలు, స్కానర్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా దస్తావేజుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను రిజిస్ట్రేషన్ చట్టం, 1908 ననుసరించి పూర్తి చేస్తారు. మార్కెట్ విలువ నిర్ధారణ, తగిన స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల చెల్లింపుల తనిఖీ, రశీదులు, ఎండార్సుమెంట్లు, స్కానింగ్, ఇండెక్సుల తయారీ వంటివి ఇందులో భాగంగా వుంటాయి.

## 5.1. ఎలక్ట్రానిక్ సేవలు

3. **రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ డిపార్టుమెంటు ద్వారా అందించు ఎలక్ట్రానిక్ సేవలు ఏవి ?**

డిపార్టుమెంటు ద్వారా అందించు ఎలక్ట్రానిక్ సేవలు ఇలా వున్నాయి:

| వరుస సంఖ్య | ఎలక్ట్రానిక్ సేవ | ఉపయోగం |
|---|---|---|
| 1. | రిజిస్ట్రేషన్ వివరములు | రిజిస్టరు కాబడిన దస్తావేజు స్వభావము; అమ్మకం, కొనుగోలు దార్లపేర్లు; ఆస్తి వివరములు మొదలైనవి తెల్సుకొనవచ్చును. |
| 2. | ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేటు(EC) | ఒక ఆస్తికి సంబంధించి గతములో జరిగిన రిజిస్ట్రేషన్ల వివరములు పొందవచ్చును. |
| 3. | దస్తావేజు సూక్ష్మరూపం | రిజిస్టరైన దస్తావేజు ప్రతిని చూసి, డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. |

| సంఖ్య | ఎలక్ట్రానిక్ సేవ | ఉపయోగం |
|---|---|---|
| 4. | డ్యూటీ ఫీ కాలిక్యులేటర్ మార్కెట్ విలువ, దస్తావేజు స్వభావమును | రిజిస్టరు కావల్సిన ఆస్తి యొక్క బట్టి స్టాంపుడ్యూటీ, బదలాయింపు సుంకం, రిజిస్ట్రేషన్ రుసుం చెల్లింపు వివరాలు తెలుసుకోవచ్చు. |
| 5. | విలేజ్ డైరెక్టరి | జిల్లా-మండలాల వారీగా గ్రామాల పేర్లు తెలుసుకొనవచ్చు. |
| 6. | డ్యూటీ, ఫీ రేట్లు, | లావాదేవీల వారీగా స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, యూజర్ ఛార్జీల చెల్లింపు వివరాలు తెల్సుకోవచ్చు. |
| 7. | దస్తావేజు స్వయంగాతయారు చేసుకొని స్లాట్ బుక్ చేసుకొనుట. | తమ దస్తావేజును తామే తయారు చేసుకొని వారికి సౌకర్యమైన సమయములో రాష్ట్రంలోని ఏ సబ్-రిజిస్ట్రారు కార్యాలయంలోనైనా రిజిష్టరు కొరకు ముందస్తుగా సమయమును బుక్ చేసుకొనవచ్చు. |
| 8. | హిందూ వివాహముల రిజిస్ట్రేషన్ | మీసేవ కేంద్రాల ద్వారా హిందూ వివాహముల రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తును పంపుట. |
| 9. | ప్రత్యేక వివాహముల రిజిస్ట్రేషన్ | మీసేవ కేంద్రాల ద్వారా ప్రత్యేక వివాహముల రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తును పంపుట. |
| 10. | ఫర్మ్‌ల రిజిస్ట్రేషన్ | మీసేవ కేంద్రముల ద్వారా ఫర్మ్‌ల రిజిస్ట్రేషన్ చేసుకొనవచ్చును. |
| 11. | సొసైటీల రిజిస్ట్రేషన్ | మీ సేవ కేంద్రముల ద్వారా సొసైటీలను రిజిస్ట్రేషన్ చేసుకొనవచ్చును. |

పైన తెలిపిన సేవల్లో వరస సంఖ్య 1 నుండి 6 వరకు సమాచార స్వభావం కలిగినవి; అధీకృత సేవలు కావు. ఎన్‌కంబెరెన్సు సర్టిఫికేటు, సర్టిఫైడ్ కాపీలు, హిందూ మరియు ప్రత్యేక వివాహముల చట్టాల క్రింద జరిగే మారేజ్ రిజిస్ట్రేషన్లు, సొసైటీలు, ఫర్మ్‌ల రిజిస్ట్రేషన్లు నిర్ణీత రుసుము చెల్లించిన పిమ్మట మీసేవ ద్వారా అధీకృతంగా అందజేయబడతాయి.

# రిజిస్ట్రేషన్ వివరాలు

1. **రిజిస్ట్రేషన్ వివరాలు అంటే ఏవి ?**

ఒక లే-అవుట్‌లోని ప్లాట్ లేదా ఒక అపార్టుమెంటులోని ఫ్లాట్‌కు సంబంధిచిన రిజిస్ట్రేషన్ దస్తావేజు గురించి వివరాలు తెలుసుకొనవచ్చు.

2. **ఈ సౌకర్యం ఎలా ఉపయోగించుకోవచ్చు ?**

www.registration.ap.gov.in లోకి లాగిన్ అయి "రిజిస్ట్రేషన్ డిటేయిల్స్" అనే ఆప్షన్‌ను ఎంచుకొని వివరాలను చూసుకోవచ్చు. వెబ్‌పేజీలో కుడి చేతి వైపు "సర్వీసెస్" కింద ఈ ఆప్షన్ ఉంటుంది.

3. **రిజిస్ట్రేషన్ డిటైల్స్ పొందుటకు పొందుపరచవలసినవి ఏవి ?**

1) దస్తావేజు నెంబరు ఆధారిత రిజిస్ట్రేషన్ వివరాలు

2) లే-అవుట్ లోని ప్లాట్ నెం.

3) అపార్టుమెంటు పేరు

దస్తావేజు నెంబరు ఆధారిత రిజిస్ట్రేషన్ వివరాలకోసం జిల్లాపేరు, సబ్ రిజిస్ట్రారు కార్యాలయం పేరు, దస్తావేజు సంఖ్య, సంవత్సరం అవసరం. దస్తావేజు కక్షిదారుల పేర్లు, ఆస్తి వివరణ, గ్రామం/పట్టణం, డోర్ నెం./సర్వే నెంబరు, విస్తీర్ణం, హద్దులు ఇలాంటి వివరాలు అందజేయబడతాయి.

లే-అవుట్‌లోని ప్లాట్ల వివరాల కోసం జిల్లా పేరు, మండలం, గ్రామం, సర్వే నెంబరు, ప్లాట్ నెంబరు పొందు పరిస్తే కక్షిదారుల పేర్లు, ఆస్తి వివరము, ప్లాట్ నెంబరు, సర్వే నెంబరు, హద్దులు, విస్తీర్ణము తెలుసుకోవచ్చు. అపార్టుమెంటు వివరాలకొరకు జిల్లాపేరు, మండలం, గ్రామం, ఫ్లాట్ నెంబరు, అపార్టుమెంటు పేరు / డోర్ నెంబరు నమోదు చేస్తే దస్తావేజులోని పార్టీల పేర్లు, ఆస్తి వివరణ, సర్వే నెంబరు, ఫ్లాట్ నెంబరు, డోర్ నెంబరు, హద్దులు, విస్తీర్ణం తెలుస్తాయి.

పై రిజిస్ట్రేషన్ వివరాలను ప్రింట్ అవుట్ కూడా తీసుకోవచ్చు.

## 5.3 ఎన్‌కంబరెన్సు సర్టిఫికేటు (E.C.)

1. **ఎన్‌కంబరెన్సు సర్టిఫికేటు అంటే ఏమిటి ?**

ఈ డిపార్టుమెంటులో రిజిస్టరు కాబడిన ఆస్తి లావాదేవీల వివరాలను వెదుక్కొనేందుకు www.registration.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా కల్పించిన సౌకర్యం.

2. **ఈ సౌకర్యం ఎలా ఉపయోగించవచ్చు ?**

www.registration.ap.gov.in అనే వెబ్‌సైట్‌కు లాగిన్ అయి, కుడి చేతివైపు "సర్వీసెస్" అనే హెడ్డింగ్ కింద "ఎన్‌కంబరెన్సు సర్టిఫికేట్" ఆప్షన్‌ను ఎంచుకొని చూసుకోవచ్చు.

3. **ఈ.సి.ని చూసుకోవడానికి ముందుగా ఏ వివరాలు వుండాలి ?**

1) "దస్తావేజు సంఖ్య" 2) "మెమోనెంబరు" 3) "ఏదీ లేదు" అనే మూడు ఆప్షన్‌లు వున్నాయి. ఇందులో 1, 3 ఆప్షన్‌లు ప్రజల కొరకు ఉద్దేశించినవి. దస్తావేజు సంఖ్య ఆధారిత ఈసి కోసం దస్తావేజు సంఖ్య, రిజిస్ట్రేషన్ జరిగిన సంవత్సరం, సబ్-రిజిస్ట్రారు ఆఫీస్ పేరు నమోదు చేయాలి. ఇవేవి లేకుండా "ఏదీలేదు (None)" అనే ఆప్షన్ ద్వారా కూడా ఈసి చూడొచ్చు. అయితే ఆస్తి వున్న గ్రామం, సర్వే నెంబరు/డోర్ నెంబరు, ప్లాట్/ఫ్లాట్ నెంబరు, విస్తీర్ణం, హద్దులు, ఏ సబ్-రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్టరైనదో నమోదు చేయాల్సి ఉంటుంది.

4. **ఈ.సి. వల్ల ఉపయోగమేంటి ?**

ఒక ఆస్తిని కొనబోయే ముందు కొనుగోలు దారు ఆ ఆస్తి యొక్క హక్కుదార్ల క్రమము, తాకట్టు వగైరా రిజిస్టర్డు లావాదేవీలను పరిశీలించుకోవచ్చు. ఇంతకు పూర్వం ఈ వివరాలకోసం కార్యాలయానికి వెళ్ళి మాన్యువల్‌గా వెదుక్కోవలసి వచ్చేది. ఒక వేళ ఆ ఆస్తి రెండు వేర్వేరు రిజిస్ట్రారు కార్యాలయాల పరిధిలోనిదైతే రెండు చోట్ల తిరగాల్సి వుండేది. ప్రజా సౌకర్యార్థం 1983 నుండి జరిగిన రిజిస్ట్రేషన్ వివరాలను (డేటా) మాన్యువల్ రికార్డుల నుండి కంప్యూటర్లలో పొందుపరిచారు. కంప్యూటర్లు ప్రవేశపెట్టినప్పటి నుండి రిజిస్టర్డు దస్తావేజుల వివరాలు ఎలాగూ అప్రయత్నంగానే డిజిటలైజ్ అవుతున్నాయి. దీని ద్వారా ఎవరైనా ఎప్పుడైనా ఈ-ఈసిని పొందవచ్చు. 1983 నాటికంటే ముందు రిజిస్ట్రేషన్ వివరాలకోసం కార్యాలయానికి వెళ్ళాల్సివుంటుంది. వెబ్‌సైట్ ద్వారా జనరేట్ చేసిన ఈ ఈసిని భద్రపర్చుకోవచ్చు. ప్రింటవుట్ కూడా తీసుకోవచ్చు. లోన్లు ఇచ్చే సంస్థలు ముందుగానే ఈ వివరాలను స్వయంగా తనిఖీ చేసుకోవచ్చు.

5. **ఈ.సి. పొందుటకు ఎంత ఫీజు చెల్లించాలి ?**

ఈ ఈ.సి.కి ఎలాంటి రుసుములు లేవు. ఈ ఈసి సమాచారం కోసం మాత్రమే; అధీకృత సేవ కాదు. అధీకృత ఈ.సి. కొరకు మీ సేవ సెంటర్ / సబ్-రిజిస్ట్రారు కార్యాలయంలో 30 సంవత్సరాలకైతే రూ. 200/- ఆపైన అయితే రూ. 500/- ల ఫీజు; యూజర్ ఛార్జీలు 13 సంవత్సరాలలోపు అయితే రూ. 10/-, ఆపైన అయితే రూ. 20/- చెల్లించాలి.

6. **వ్యక్తి పేరున ఈసి వెదుక్కోవచ్చునా ?**

వ్యక్తి పేరున ఈసి లేదు.

## 5.4 దస్తావేజు సూక్ష్మరూపం

1). **దస్తావేజు సూక్ష్మరూప సేవ ఏమిటి ?**

రిజిష్టరైన దస్తావేజు సాఫ్ట్‌కాపీని చూసుకొనే వెసులుబాటు.

2. **ఈ సౌకర్యం ఎలా ఉపయోగించుకోవచ్చు.**

డిపార్టుమెంటు వెబ్‌సైటు www.registration.ap.gov.in లోకి లాగిన్ అయి కుడి చేతివైపు "సర్వీసెస్" అనే హెడ్డింగ్ కింద "థంబ్ నెయిల్ వ్యూ ఆఫ్ డాక్యుమెంటు" ఆప్షన్‌ను ఎంచుకోవాలి.

3. **దస్తావేజు ప్రింటు తీసుకోవచ్చా ?**

తీసుకోవచ్చు కాని స్కానింగ్ చేయబడిన అసలు దస్తావేజు ఒక్కో ఎ/4 కాగితానికి నాలుగు పేజీల చొప్పున అమర్చివుంటాయి.

4. **ఈ సౌకర్యం పొందడానికి ముందస్తు సమాచారం ఏమికావాలి?**

జిల్లా, సబ్-రిజిస్ట్రారు కార్యాలయం పేరు, రిజిష్టర్డు దస్తావేజు సంఖ్య, సంవత్సరము.

5. **ఫీజు ఎంత ?**

వెబ్‌సైట్ ద్వారా ఇచ్చేది సమాచారం కోసం మాత్రమే. ఫీజు లేదు.

అధీకృత ప్రతి కొరకు ఫీజు రూ.300/-లు మరియు యూజర్ ఛార్జీలు రూ.20/-లు చెల్లించాలి.

6. **జనరల్ పవర్ ఆఫ్ అటార్నీలు, వీలునామాలు కూడా అందుబాటులో వుంటాయా ?**

ఉండవు. రిజిస్ట్రారు కార్యాలయములో రుసుము చెల్లించి పొందాలి.

7. **ఏ సంవత్సరం నుండి "థంబ్ నెయిల్ వ్యూ" అందుబాటులో వుంటుంది.?**

2003 తర్వాత రిజిష్టరైన దస్తావేజులకు ఈ సౌకర్యం అందుబాటులో వుంది.

8. **2003కు ముందు దస్తావేజులు కావాలంటే ఏం చేయాలి ?**

సబ్-రిజిస్ట్రారు కార్యాలయంలో రుసుము రూ. 200/- చెల్లించి పొందాలి.

## 5.5 డ్యూటీ ఫీ కాలిక్యులేటర్

1). **"డ్యూటీ ఫీ కాలిక్యులేటర్" అంటే ఏమిటి ?**

ఆస్తియొక్క మార్కెటు విలువ, రిజిస్ట్రేషన్ కొరకు చెల్లించాల్సిన స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుం, ట్రాన్స్‌ఫర్ డ్యూటీ, యూజర్ ఛార్జీలను తెలిపేది. ఉచితంగా ప్రింట్ తీసుకోవచ్చు.

2. **దీన్ని ఎలా పొందాలి ?**

డిపార్టుమెంటు వెబ్‌సైటుకు లాగిన్ అయి కుడిచేతివైపు "సర్వీసెస్" అనే హెడ్డింగ్ కింద "డ్యూటీ ఫీ కాలిక్యులేటర్" ను సెలక్ట్ చేసుకోవాలి.

3. **ముందస్తు సమాచారం ఏమి వుండాలి ?**

దస్తావేజు స్వభావం, ఆస్తి వివరాలు అంటే గ్రామం/పట్నం, సర్వే నెం/ డోర్ నెంబరు, హద్దులు, విస్తీర్ణం వంటివి.

## 5.6 విలేజ్ డైరక్టరీ

1. **"విలేజ్ డైరక్టరీ" అంటే ఏమిటి ?**

జిల్లా, మండలం, గ్రామాల వారిగా పేర్లు-కోడ్ నెంబర్లు ఉంటాయి.

2. **దీన్ని ఎలా పొందాలి ?**

డిపార్టుమెంటు వెబ్‌సైట్ లాగిన్ అయికుడిచేతివైపు "సర్వీసెస్" అనే హెడ్డింగ్ కింద 'విలేజ్ డైరెక్టరీ'ని ఎంచుకోవాలి.

## 5.7 దస్తావేజు స్వీయ తయారి, స్లాట్ బుక్ చేసుకొనుట

1. **దస్తావేజు స్వీయ తయారీ, స్లాట్ బుక్ చేసుకొనుట అంటే ఏమిటి ?**

చిరునామాలతో సహా కక్షిదార్ల వివరాలు, ఆస్తుల వివరము నమోదు పరచి దస్తావేజును వెబ్‌సైట్ ద్వారా సొంతంగా తయారు చేసుకొనుట. ఈ విధంగా దస్తావేజు తయారు చేసుకున్న తదుపరి ఏదైనా పనిదినములలో మీకు తగిన సమయాన్ని రిజిస్ట్రేషన్ కొరకు కేటాయించమని కోరుటను స్లాట్ బుకింగ్ అంటారు.

2. **దీన్ని ఎలా వాడుకోవాలి ?**

డిపార్టుమెంటు వెబ్‌సైటులోకి లాగిన్ అయి 'క్రియేట్ యువర్ ఓన్ డాక్యుమెంటు' ఆప్షన్ ఎంచుకోవాలి. ఇందుకోసం ప్రజలు డిపార్టుమెంటు వెబ్‌సైటులో ఆధార్ నెంబరు, ఈమెయిల్ ఐడి, ఫోన్ నెంబరు యిచ్చి నమోదు చేసుకోవాలి. ఈ విధంగా నమోదు చేసుకొన్న పిదప యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సాయంతో దస్తావేజు స్వీయ తయారికి అవకాశం వుంటుంది;

## 5.8 ప్రీ రిజిస్ట్రేషన్ డేటా మరియు స్లాట్ బుకింగ్

మీ సేవా పోర్టల్‌లో ఎడమ చేతివైపు హెడ్డింగ్ లిస్టులో ఇది వుంటుంది. రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటును సెలక్టు చేసుకొని "ప్రీ రిజిస్ట్రేషన్ డేటా అండ్ స్లాట్ బుకింగ్"ఆప్షన్ ఎంచుకోవాలి.

దస్తావేజులోని వివరాలు అంటే కక్షిదార్ల పేర్లు, చిరునామాలు, ఆధార్‌కార్డు నెంబర్లు, ఆస్తివివరాలు పొందుపరచాలి. స్టాంపు డ్యూటీల చెల్లింపు నెట్ బ్యాంకింగ్/డిడి/చలానా వివరాలు నింపాలి. అప్పుడు దస్తావేజు జనరేట్ అవుతుంది. నిర్ణీత స్లాట్ బుకింగ్ కొరకు నెట్ బ్యాంకింగ్ ద్వారా రూ. 100/- చెల్లించాలి.

## 5.9 ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేటు

మీసేవ పోర్టల్లో ఎడమచేతివైపు "లిస్ట్ ఆఫ్ సర్వీసెస్"లో "రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు" సెలక్టు చేసుకొని "ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేటు" ఆప్షన్ ఎంచుకోవాలి. ఇందుకు రెండు పద్ధతులు. ఒకటి - దస్తావేజు సంఖ్య, సంవత్సరం, సబ్-రిజిస్ట్రారు ఆఫీసు పేరు నమోదు చేయడం; రెండు-ఆస్తి యొక్క గ్రామం/పట్నం, సర్వే నెంబరు, డోర్ నెంబరు, విస్తీర్ణం, హద్దులు పూరించడం. చెల్లింపులు నెట్ బ్యాంకింగ్/డిడి / చలానా ద్వారా చేయవచ్చు. రుసుము రూ. 225/-లు. 24 గంటల తర్వాత వ్యక్తిగతంగా కాని/పోస్టు ద్వారా కాని ఈసి పొందమని సెల్‌ఫోన్‌కు మెసేజ్ వస్తుంది.

## 5.10 దస్తావేజు సర్టిఫైడ్ కాపి పొందడం

మీసేవ పోర్టల్‌లో ఎడమ చేతివైపు "లిస్ట్ ఆఫ్ సర్వీసెస్" లో "రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు"ను సెలక్టు చేసుకొని "సర్టిఫైడ్ కాపి" కొరకు క్లిక్ చేయాలి. జిల్లా, సబ్-రిజిస్ట్రారు ఆఫీసు, దస్తావేజు సంఖ్య, సంవత్సరం పొందుపరచాలి. రూ.245/-ల చెల్లింపును నెట్ బ్యాంకింగ్/డిడి/చలానా ద్వారా చేస్తే దస్తావేజు డౌన్‌లోడ్ అవుతుంది.